నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శనివారం 20
సెప్టెంబర్ 2025

నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు

నూతనకల్ సెప్టెంబర్ 19 (నినాదం): మండల పరిధిలోని నాణ్యమైన విత్తనాలు ఎరువులతో సాగులో అధిక దిగుబడును సాధించవచ్చని వ్యవసాయ పరిశోధకులు డాక్టర్ శ్రీధర్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాల ఆధ్వర్యంలో తాళ్ళసింగారం,యడవల్లి, పెద్దనేమిలా నాణ్యమైన వరి,పెసర విత్తనాలపై రైతన్నకు అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి రెవిన్యూ గ్రామం నుండి ముగ్గురు రైతులను ఎంపిక చేసి వారికి నాణ్యమైన విత్తనాలను అందించిన రైతులకు క్షేత్రాలను పరిశీలించడం జరిగింది.ఈనాటి కార్యక్రమంలో సాగర్,రాములమ్మ, మల్లారెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి సాయి ప్రసాద్ ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలి

-బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు శివ నాయక్

వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 19 (నినాదం) : వనపర్తి జిల్లా కేంద్రంలోని మర్రికుంటలో ఉన్న తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ బాలికల కళాశాల, పాఠశాల ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని బంజారా గిరిజన విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు శివ నాయక్ డిమాండ్ చేశారు.శుక్రవారం ఆయన కళాశాల, పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా పరిసరాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థులకు విద్య బోధించడానికి సరైన టీచర్స్ ఫ్యాకల్టీ లేక ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు.ఇంటర్ విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సరైన మెనూ పాటించకుండా ప్రిన్సిపల్ తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు.ఆర్ సి ఓ పర్యవేక్షణ లేకపోవడంతో హాస్టల్ ఆవరణంలో ఉన్న గ్రౌండ్ ను కూడా శుభ్రం చేయకుండా ఉంచారని, కనీసం విద్యార్థులు చదువుకుంటున్న గదులను కూడా క్లీన్ చేయడం లేదని ఆయన ఆరోపించారు.కళాశాల, పాఠశాల విద్యార్థులకు నాకు ఎలాంటి సంబంధం లేదనే విధంగా ప్రిన్సిపల్ వ్యవహరిస్తున్నారని విమర్శించారు.గిరిజన విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్న ప్రిన్సిపల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణా నాయక్, గోపాల్ నాయక్, వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరంగాపూర్ ఎస్సైగా హిమబిందు

వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్19 (నినాదం)
వనపర్తి జిల్లాలోని శ్రీరంగాపూర్ ఎస్సైగా కె.హిమ బిందు శుక్రవారం నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యా లయంలో ఎస్సీ రావుల గిరిధర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనం తరం ఎస్సీ మాట్లాడుతూ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరా దని, శాంతి భద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హిమబిందు వనపర్తి జిల్లా ఆత్మకూరు పోలీస్ స్టేషన్ 2వ ఎస్సైగా విధులు నిర్వహిస్తూ శ్రీరంగాపూర్‌కు బదిలీపై వచ్చారు.శ్రీరంగాపూర్ ఎస్సై రామకృష్ణ జోగులాంబ గద్వాల జిల్లాకు బదిలీపై వెళ్లారు. శాంతిభద్రతల పరిరక్షణకు శ్రీరంగాపూర్ మండల ప్రజలు సహకరించాలని నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన హిమబిందు ప్రజలను కోరారు

ఆర్టీసీ బస్సులు కోసం ప్రయాణికుల ఇబ్బందులు

-ఆర్టీసీ ప్రయాణానికి పడిగాపులు?
-తగ్గిన ఉచిత బస్సులు ఇబ్బందుల్లో ప్రజలు
-పండుగల నేపథ్యంలో మంథని కి తాడిచెర్ల మల్లారం కు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలి
ప్రయాణికుల ఇబ్బందులు

మల్లర్, సెప్టెంబర్ 19(నినాదం) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్లర్ మంథని నుండి మండల కేంద్రమైన తాడిచెర్ల,మల్లారం కు ప్రయాణం చేయాలంటే గంటల తరబడి పడిగాపులు ఎదురవుతున్నారని పలువురు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారంమంథని బస్టాండ్ లో ఉన్న పలువురు ప్రయాణికులు తాడిచెర్ల బస్సు కోసం గంటలతరబడి పడిగాపులు పడ్డట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటు సద్దుల బతకమ్మ, దసరపండుగల నేపథ్యంలో ప్రయాణికులు రద్దీ ఎక్కువగా ఉంటుంది. దానికి అనుగుణంగాఆర్టీసీ అధికారులు బస్సులు ఏర్పాటు చేయాలి. తాడిచెర్ల మల్లారం కు రెండుబస్సులు పెద్దతూండ్ల కి మంథని కి మరో బస్సు నడుస్తుండేదని గత కొన్నిరోజులుగా బస్సులు తగ్గించడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రయాణికులుచెప్తున్న మాట. ఇది ఇలా ఉండగా గతంలో పండుగ సందర్భంగా ప్రత్యేక బస్సులుసైతం ఏర్పాటు చేసినట్లు పలువురు తెలిపారు. కానీ ఉచిత బస్సు వల్లేనో లేక ఏకారణమో తెలియదు కానీ గురువారం బస్ కోసం మంథని బస్టాండ్ లో తాడిచెర్లబస్సు కోసం గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి వచ్చిందని అలాఉన్నప్పటికీ బస్సు లో విపరీతమైన రద్దీ తో చేసేది లేక ఒక్కోక్కరికి రూ 50రూపాయలతో వ్యయప్రయాసలకు ఓర్చి ఆటోలో తాడిచెర్ల కు వచ్చినట్లు పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. అటు భూపాలపల్లి జిల్లా కేంద్రానికి రహదారులేక వెళ్లలేని పరిస్థితి. ఇటు నియోజకవర్గానికి బస్సు లో రావడానికి సైతంప్రతి రోజు ఇలాంటి పరిస్థితే ఎదురౌతున్నట్లు తాడిచేర్ల. మల్లారం,చిన్నతూండ్ల, పెద్దతూండ్ల గ్రామాల ప్రయాణికులు ఆవేదన చెందుతున్నారు. ఉచితబస్సు ప్రయాణం అంటు ఊదరగొట్టి బస్సులు తగ్గించి ఇరవై కిలో మీటర్లప్రయాణానికి గంటల తరబడి వేచి చూసే దుస్థితి తీసుకురావడం ఏమిటని పలువురుఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన ఆర్టీసీ అధికారులు సద్దులబతుకమ్మ, దసరా, దీపావళి పండుగ సందర్భంగా తగినన్ని ఆర్టీసీ బస్సులుఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

మాజీ డిప్యూటీ మేయర్ చల్ల దంపతులకు సన్మానం

కరీంనగర్, సెప్టెంబర్ 19(నినాదం)
అమెరికా వాషింగ్టన్ డిసి లో జరిగిన గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ జిఏంఏ ఆత్మీయ మహా సభ లో పాల్గొని అమెరికా పర్యటన దిగ్విజయంగా ముగించుకొని కరీంనగర్ కి విచ్చేసిన మాజీ డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి హరిశంకర్ బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు, మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్ కు ఘన స్వాగతం పలుకిన. మునురుకాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు నాంచారి రాజయ్య, ప్రధాన కార్యదర్శి వేదాంతం సత్యనారాయణ ,కోశాధికారి సత్యనారయణ, మున్నూరు కాపు సంఘ సభ్యులు పాల్గొన్నారు. పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి 37వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అరె రవి గౌడ్ 55వ డివిజన్ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్, 55వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీనివాస్ 14వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎడబోయిన శ్రీనివాసరెడ్డి,29 వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జెల్లోజి శ్రీనివాస్,పల్లవి స్వచ్ఛంద సేవ సంస్థ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పొడ్నాల రాజు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్ స్కూల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు

మల్యాల ఎక్స్ రోడ్ లో గల ఆల్ఫోర్స్ స్కూల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వైభవ్ ఉత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మరియు "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగను చాలా గొప్పగా వేడుకగా ఆనందోత్సవాల మధ్య కోలాహాలంతో నిర్వహించు కుంటారని మరియు ఈ పండుగకు ప్రత్యేకత ఉన్నదని చెప్పదండి శాసనసభ్యులు శ్రీ మేడిపల్లి సత్యం గారు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి గారితో కలిసి స్థానిక మల్యాల లోని మల్యాల క్రాస్ రోడ్ లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో సాంప్రదాయ బద్ధంగా నిర్వహించినటు వంటి బతుకమ్మ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఆకర్షణీయంగా ఏర్పాటు చేసినటు వంటి దుర్గామాత విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని మరియు తెలంగాణ పరిరక్షించిన వారికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని వారు చెప్పారు దేశ అభివృద్ధికి సైతం చేయూతనిచ్చిన వారవతామని అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర పండుగగా అభివర్ణించబడిన ఈ బతుకమ్మ పండుగ మహిళలకు చాలా ప్రత్యేకమైనదని మరియు మహిళలు వారి యొక్క సౌభాగ్యాన్ని సంరక్షించుకోవడానికి అనేక పూజలు ఈ బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా నిర్వహించడం మనకు తెలుస్తున్నది చెప్పారు. పురాణాలలో ఇతిహాసాలలో బతుకమ్మకు చాలా విశిష్టత ఉన్నదని ఆ విశిష్టతను పరిరక్షించేటువంటి బాధ్యత ప్రతి ఒక్కరిది అని గుర్తు చేశారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో పండుగలను చాలా వైభవంగా వేడుకగా నిర్వహించడం గొప్ప విషయమని వారి విద్యా విధానం, పండుగల మరియు సంస్కృతి సాంప్రదాయాల పట్ల వారు ప్రదర్శిస్తున్నటువంటి ఆసక్తి చాలా ఆదర్శనీయమని ముఖ్యంగా విద్యాసంస్థల్లో విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు చక్కటి విద్యను అందిస్తూ వారిని ఉన్నత స్థానాలను స్థిరపడేందుకు కృషి చేస్తున్న నరేందర్ రెడ్డి గారిని ప్రత్యేకంగా అభినందించారు లిఅల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ సాంప్రదాయాలను పాటిస్తూ పండుగలను నిర్వహించడం జరుగుతుందని మరియు విద్యార్థుల్లో సాంస్కృతిక అవగాహన పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలను చాలా గొప్పగా వేడుకగా నిర్వహించడం జరుగుతుందని గుర్తు చేస్తూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం సైతం అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో బతుకమ్మ ఉత్సవాలు విద్యార్థుల ఆనందోత్సవాల మధ్య వేడుకగా నిర్వహించడం జరుగుతున్నదని చెప్పారు అందులో భాగంగానే నేడు ఈ కార్యక్రమాన్ని చొప్పదండి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత %డ% అనేక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు రేవంత్ రెడ్డి గారి యొక్క దృష్టిని ఆకర్షింపచేసిన మేడిపల్లి సత్యం గారి ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించడం చాలా హర్షించదగ్గ విషయమని చెప్పారులి. లివేడుకలలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి పలు నృత్యాలు %డ% కార్యక్రమాలు చాలా అలరింపచేశాయిలి ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ సభ్యులకు అండగా వీకేసీ పథకం

జమ్మికుంట, సెప్టెంబర్ 19 (నినాదం) : వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాసవి కుటుంబ సంరక్ష పథకం వాసవి క్లబ్ సభ్యుల కుటుంబాల్లో వెలుగులు నింపుతుందని జమ్మికుంట వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అయిత రమేష్ గుడివాడ వెంకట సతీష్ రేణిగుంట రాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాసవి క్లబ్స్ లో సభ్యత్వం ఉన్న వ్యక్తులు అదనంగా వాసవి కుటుంబ సంరక్ష పథకంలో సభ్యత్వం తీసుకోవడం వల్ల తీసుకున్న వ్యక్తి మృతి చెందగా వికేసి నుండి లక్షల రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగిందని తెలిపారు. జమ్మికుంట పట్టణానికి చెందిన బొమ్మిశెట్టి లక్ష్మి వాసవి క్లబ్ సభ్యురాలతో పాటు వాసవి కుటుంబ సంరక్ష పథకంలో చేరారని ఆమె 2024 వ సంవత్సరంలో ప్రమాదవశత్తు మృతిచెందగా గతంలో వారి కుటుంబ సభ్యులకు వాసవి సురక్ష పథకం ద్వారా ఆరు లక్షల ఇరవై వేల రూపాయలు ఇవ్వడం జరిగిందని తిరిగి శుక్రవారం 1,85,150 రూపాయలను వాసవి సురక్ష పథకం ద్వారా ఆ కుటుంబానికి అందించడం జరిగిందని వారు పేర్కొన్నారు. జమ్మికుంట వాసవి క్లబ్ సభ్యురాలు ముక్కాస్వరూప సైతం వాసవి సంరక్ష పథకంలో సభ్యత్వం తీసుకొని ఆమె సహజ మరణం చెందగా గతంలో 92 వేల రూపాయలను వాసవి క్లబ్ ద్వారా అందించడం జరిగిందని దానితోపాటు శుక్రవారం వారి కుటుంబ సభ్యులకు 44500 మళ్లీ అందించడం జరిగిందని వారు తెలిపారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారు ఈ చెక్కులను పంపించారని వాసవి క్లబ్ సభ్యులందరూ కూడా వాసవి కుటుంబ సంరక్ష పథకంలో చేరితే ఆపద సమయంలో ఆ కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు శ్రీనివాస్ ముక్క శ్రవణ్ లు మాట్లాడుతూ, వాసవి క్లబ్ ద్వారా సమాజ సేవ చేయడంతో పాటు వాసవి కుటుంబ సభ్యులకు వాసవి కుటుంబ సంరక్ష పథకం ద్వారా ఇలాంటి ఒక మహత్తరమైన పథకానికి శ్రీకారం చుట్టిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇది పై వాసవి క్లబ్ కుటుంబ సభ్యులకు మరింత అవగాహన కలిగించి వారికి సైతం వాసవి కుటుంబ సంరక్ష పథకంలో చేరే విధంగా ప్రోత్సహించాలని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి జిల్లా బాధ్యులు గంప సురేందర్ క్లబ్ సభ్యులు మంచాల రాంబాబు కొండ్లె నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

సాయివాణి స్కూల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు

- కరస్పాండెంట్ వీరమనేని సంపత్ రావు

మల్లర్ సెప్టెంబర్ 19 (నినాదం): తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే రాష్ట్ర పండుగ అయినటువంటి బతుకమ్మ పండుగ సంబరాలను శ్రీ సాయి వాణి విద్యానికేతన్ స్కూల్లో ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ వీరమనేని సంపత్ రావు తెలిపారు. దసరా సెలవులు ప్రారంభం కానున్న దృష్ట్యా ముందస్తుగా బతుకమ్మ పండుగ సంబరాలు పాఠశాలలో జరుపుకున్నారు. విద్యార్థినీలు రంగు రంగుల దుస్తులు ధరించి సుందరంగా ముస్తాబై, వివిధ రకాల పూలతో అందంగా పేర్చి తయారు చేసిన బతుకమ్మలను తీసుకు వచ్చి ఒక చోటికి చేర్చి ,డిజే సౌండ్ మధ్య బతుకమ్మ పాటలకు అనుగుణంగా లయబద్ధంగా బతుకమ్మ ఆటలు అడారు, మహిళా అధ్యాపకులు కూడా విద్యార్థినీ లతో కలిసి లయబద్ధంగా బతుకమ్మ ఆటలు అడి సందడిచేసి సంబరాలు జరుపుకున్నారు. అధ్యాపక బృందం బతుకమ్మ సంబరాలను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ వీరమనేని సంపత్ రావు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను భావితరాల విద్యార్థులు సైతం కొనసాగే విధంగా బతుకమ్మ పండుగ విశిష్టతను వివరించారు. విద్యార్థినీల , అధ్యాపకుల బతుకమ్మ ఆటలు అందరినీ అలరించాయి. విద్యార్థులు, అధ్యాపకులు హుషారుగా బతుకమ్మ ఆటలను తిలకించి సందడి చేశారు. అనంతరం బతుకమ్మలను పాఠశాల సమీపంలోని కృత్రిమ నీటి సంపులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు,పాల్గొన్నారు

నందిగుండం దుర్గామాత ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు

నిర్మల్ ప్రతినిధి, సెప్టెంబర్ 19 (నినాదం) : నిర్మల్ జిల్లా కేంద్రంలోని నందిగాం దుర్గామాత ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలను ఈ నెల 22 నుంచి వైభవోపేతంగా నిర్వహించడం జరుగుతుందని సాయి దీక్ష సేవాసమితి అధ్యక్షులు లక్కడి జగన్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన ఆలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. నందిగుండం దుర్గామాత ఆలయంలో ఆలయ వ్యవస్థాపకులు వెంకటాచారి చేతుల మీదుగా వేలాదిమంది భక్తులకు మాలాధారణ దీక్షను 22వ తేదీ సోమవారం ఉదయం 5.30 గంటల నుండి శ్రీ భవాని మాల ధారణ చేయడం జరుగుతుందన్నారు. అలాగే ప్రతినిత్యం హారతి, అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈనెల 29వ తేదీన అమ్మవారు సరస్వతి దేవి రూపంలో ఉంటుందని, అదే రోజు చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం జరుగుతుందన్నారు. ఈనెల 30వ తేదీ మంగళవారం రోజున సాయంత్రం 4 గంటలకు మహిషాసుర దహనము ఉంటుందన్నారు. రథయాత్ర ఊరేగింపు కార్యక్రమంలో వేలాది మంది తరలివచ్చి దుర్గామాత అమ్మవారి ఆశీర్వాదం తీసుకోవాలని ఆయన కోరారు. ఈ ఉత్సవాలు ఈనెల 22వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు కొనసాగుతాయని అన్నారు. ఈ దుర్గామాతను కొలిచిన వారికి కొంగుబంగారంగా అమ్మవారు నిలుస్తుందని అన్నారు. దుర్గామాత నవరాత్రి ఉత్సవాలకు వేలాది సంఖ్యలో భక్తులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

నిర్మల్ ప్రతినిధి, సెప్టెంబర్ 19 (నినాదం) : ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సానిటరీ ఇన్స్పెక్టర్లు దేవదాసు, ప్రవీణ్ కుమార్ లు అన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్-2025 లో భాగంగా స్వచ్ఛత హి సేవ కార్యక్రమంను మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ ఆదేశాల మేరకు శుక్రవారం రోజు సోఫీ నగర్ లో గల టిజిఆర్ ఎస్ బాలికల జూనియర్ కళాశాల, పాఠశాలలో విద్యార్థులకు తడి పొడి చెత్త, హానికార చెత్తల గురించి అవగాహన కల్పించారు. అలాగే స్వచ్ఛత ప్లెడ్జ్ నిర్వహించారు. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించబడుతుందని వారన్నారు. దీని ఉద్దేశం ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవ డమని తెలిపారు. ఈ కార్యక్ర మంలో స్కూల్ ప్రిన్సిపాల్ డీజే డానియల్, సానిటరీ ఇన్స్పెక్టర్లు దేవదాసు, ప్రవీణ్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి కేసులో నలుగురు యువకుల అరెస్టు

మల్లర్, సెప్టెంబర్ 19 (నినాదం): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్లర్ రావు మండలంలోని గట్టుపల్లిలో 1-230కేజి గంజాయి విక్రయించేందుకు యత్నిస్తున్న నలుగురు నిందితులను కొయ్యూరు పోలీసులు పక్క సమాచారం మేరకు పట్టుకుని శుక్రవారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కాటారం డిఎస్పి సూర్యనారాయణ, సిఐ నాగార్జున రావు వివరాలు వెల్లడించారు. మండలంలోని గట్టుపల్లి లోని మూసివేసిన ప్రభుత్వ స్కూల్ లో నిషేధిత గంజాయి రవాణా చేసి విక్రయిస్తున్నట్లు అందిన పక్కసమాచారం మేరకు కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్, తమ సిబ్బంది తో నలుగురు యువకులను పట్టుకుని విచారించగా 1.230 కేజీల గంజాయి దొరికినట్టు తెలిపారు.నిందితుల్లో ఇద్దరు గంజాయిని ఒడిశా లోని మారుమూల ప్రాంతం నుండి తక్కువధరకు కొనుగోలు చేసి కొంత సేవించి మిగిలిన దాన్ని చిన్న ప్యాకెట్లుగా చేసిమరో ఇద్దరి ద్వారా విక్రయిస్తున్నట్లు తెలిపారు. నిందితుల వద్ద గంజాయివిలువ రూ 61,500/- ఉంటుందని గంజాయితో పాటు ఒక మొబైల్ ఫోన్ ను స్వాధీనంచేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. నిషేధిత గంజాయి రవాణాచేసి విక్రయిస్తున్న నిందితులను పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించినకొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్, ఎస్ఐ 2 రాజన్ కుమార్, పోలీస్ సిబ్బందిని డిఎస్పి అభినందించారు.

ఉచిత కంటి వైద్యం శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

-పెద్ద గోని మౌనిక రమేష్ గౌడ్

మునుగోడు సెప్టెంబర్ 19 (నినాదం) సెప్టెంబర్ 21 ఆది వారం రోజు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, చౌటుప్పల్ మున్సిపాలిటీ (చౌటుప్పల్ పట్టణం, లక్కారం, తంగడపల్లి, లింగారెడ్డిగూడెం, తాళ్ళ సింగారం, లింగోజిగూడెం) లో నివసించే ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడును ఉచిత వైద్య శిబిరం వేదిక చౌటుప్పల్ కేంద్రంలోని, వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణంలో, ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరుగు ను కాబట్టి 50 సంవత్సరాల వయసు పైబడిన వారు ఇట్టి అవకాశం సద్వినియోగపర్చుకోగలరని, కంటి శుక్లాల ఆపరేషన్ అవసరం ఉన్న వారిని వెంటనే హైదరాబాద్ తీసుకెళ్లి ఆపరేషన్ చేయించి తీసుకొస్తారని, ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని, సద్వినియోగం చేసుకోగలరని, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్ తెలిపారు.

పోలీస్ సిబ్బందిపై కత్తితో దాడి చేసిన ఉన్మాది పట్టివేత

- వివరాలు వెల్లడించిన కాటారం డిఎస్పి సూర్యనారాయణ

నిర్మల్ ప్రతినిధి,(భైంసా) సెప్టెంబర్ 19(నినాదం): కుబీర్ పోలీస్ స్టేషన్లో పోలీసులపై కత్తితో దాడి చేసి గాయపరిచిన ఉన్మాది పట్టుబడ్డాడు. గురువారం రాత్రి 9.45 ప్రాంతంలో దాడి జరిపి పారిపోయిన ఉన్మాదిని అక్కడి పోలీసులు జల్లెడ పట్టి అర్ధరాత్రి వేళలో పట్టుకొని అరె ను చేశారు. శుక్రవారం బైంసాలో ఏఎస్పీ అవినాష్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించి ఘటన వివరాలు వెల్లడించారు. ఏఎస్పీ అవినాష్ కుమార్ తెలిపిన ఘటన వివరాలు ఇలా.... మహారాష్ట్రలోని ధర్మాబాద్ ప్రాంతానికి చెందిన అబ్దుల్ కలీమ్ (51) అనే వ్యక్తి కుబీర్ మండల కేంద్రంలోని తన అత్తగారి ఇంటికి మూడు రోజుల క్రితం వచ్చాడు. గురువారం కుటుంబ సభ్యులతో గొడవ పడ్డాడు. దీంతో భార్య పోలీసు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తానని తెలిపింది. కేసు కేసు పెడతానని హెచ్చరించింది. అప్పటికే మత్తులోనున్న అబ్దుల్ కలీం తానే అక్కడికి వెళ్ల వాళ్ల సంగతి చూస్తానంటూ ఇంటి నుంచి పోలీసు స్టేషన్ కు వెళ్లాడు. అక్కడికి వెళ్లి సైకో తీరుతో వ్యవహరిస్తున్న అబ్దుల్ కలీమ్ పరిస్థితిని గమనించిన డ్యూటీ హెడ్ కానిస్టేబుల్ నారాయణ ఎందుకు వచ్చావ్ అంటూ ప్రశ్నించారు. పోలీస్ స్టేషన్ లోపల భాగానికి వచ్చేందుకు యత్నించిన ఉన్మాదిని నిలువరించే ప్రయత్నం చేసాడు. ఇదే సమయములో ఉన్మాది తన వెంట తీసుకువచ్చిన కత్తితో హెడ్ కానిస్టేబుల్ నారాయణపై దాడికి పాల్పడ్డాడు. ఇదే సమయంలో పోలీసు స్టేషన్లో ఉన్న హెంగార్డు గిరి ఉన్మాదిని అడ్డుకు నేందుకు యత్నించగా ఆయనపై సైతం దాడికి దిగాడు. అనంతరం అక్కడి నుంచి పారిపోయాడు. సంబంధిత సమాచా రం అందుకున్న పోలీసులు క్షతగాత్రులను బైంసా ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్సలు నిర్వహించేందుకు తరలించారు. అనంతరం ఉన్మాదిని పట్టు కునేందుకు గాను బైంసా రూరల్ సీఐ నైలు, ఎస్ఐఐ కృష్ణారెడ్డిలు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టి పంట చేసులో దాక్కున్న ఉన్మాది అబ్దుల్ కలీమ్ ను పట్టుకొని అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి దాడికి ఉపయోగించిన కత్తిని స్వాధీన పరుచుకు న్నారు. విధి నిర్వాహణలోనున్న పోలీసుల పై దాడికి పాల్పడిన నిందితునికి కఠిన శిక్ష పడేలా చర్యలు చేపడుతామని వెల్ల డించారు. విలేకరుల సమావేశంలో భైంసా టౌన్ సీఐ గోపినాథ్, రూరల్ సీఐ నైలు, ముధోల్ సీఐ మల్లేష్ కుభీర్ ఎస్ఐ కృష్ణారెడ్డిలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను క్రైస్తవ మైనారిటీలు సద్వినియోగపర్చుకోవాలి

నిర్మల్ ప్రతినిధి, సెప్టెంబర్ 19 (నినాదం) : ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన క్రైస్తవ మైనారిటీలు సద్వినియోగం చ

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శనివారం, తెలంగాణ
20 సెప్టెంబర్ 2025

జవహర్ నగర్ మున్సిపల్
కార్పొరేషన్ పరిధిలో విషాదం.
వరద భయంతోఆగిన ఇల్లాలు హృదయం.

జవహర్ నగర్ సెప్టెంబర్ 19(నినాదం): జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాపయ్య నగర్ లో విషాదం చోటుచేసుకుంది. భారీ వర్షం కురవడంతో ఇంట్లోకి నీరు చేరడంతో భయంతో ఇల్లాలి హృదయం ఆగింది. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి పాపయ్య నగర్ లో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రాధాబాయి (56) కుటుంబ సభ్యులతో కలిసి నివసిస్తుంది. గురువారం రాత్రి ఏకధాటిగా కురిసిన వర్షానికి రాధాబాయి ఇంట్లోకి వర్షపునీరు ఒక్కసారిగా చేరింది. దీంతో ఆందోళనకు గురైన రాధాబాయి కి గుండెపోటు వచ్చింది. కుటుంబ సభ్యులు రాదాబాయిని దావకానకు తీసుకెళ్లడానికి ప్రయత్నించడంతో వరద ప్రవాహంతో కష్టతరమైంది. స్థానికుల సహాయంతో ఓ ప్రైవేటు దావకానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. భారీగా కురిసిన వర్షపునీరు ఇంట్లోకి రావడంతో ఆందోళనకు గురైన రాధాబాయికి గుండెపోటు వచ్చిందని కుటుంబ సభ్యులు బంధువులు బోరుణ విలపించారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులను పలువురు నాయకులు పరామర్శించారు. ఈ విషయమై జవహర్ నగర్ పోలీసులను వివరణ కోరగా ఫిర్యాదు అందలేదని తెలిపారు.

బొల్లారంలో బాలిక అదృశ్యం

జిన్నారం నినాదం న్యూస్: బొల్లారం బాలాజీనగర్‌కు చెందిన "శివానీ కుమారి" (13) అనే బాలిక కనిపించడం లేదు. తండ్రి రాజన్ దాస్ తెలిపిన వివరాల ప్రకారం, ఆమె వైఎస్ఆర్ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో 7వ తరగతి చదువుతోంది. గురువారం 18 న సాయంత్రం ఇంట్లో తమ్ముడు, చెల్లెలుతో జరిగిన గొడవ కారణంగా ఇంటి నుండి వెళ్లిపోయింది. బొల్లారం, మల్లంపేట్, బాచుపల్లి ప్రాంతాల్లో వెతికినా ఆమె ఆచూకీ లభించలేదు. ఈ మేరకు తండ్రి ఇచ్చిన రాతపూర్వక ఫిర్యాదు ఆధారంగా బొల్లారం పోలీసులు కేసు నమోదు చేశారు. ఏవైనా ఆచూకీ తెలిసినవారు బొల్లారం పోలీస్ స్టేషన్‌కి సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు: 8712656729, 8712661841

బీజేపీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

జిన్నారం, నినాదం న్యూస్: ప్రధాని నరేంద్ర మోదీ 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సేవా పక్షం లో భాగంగా జిన్నారం మండల కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో బీజేపీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు కొత్త కావు జగన్ రెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు గోదావరి అంజి రెడ్డి హాజరై, సేవాస్ఫూర్తితో రక్తదానం చేసిన యువకులను అభినందించారు. అలాగే పార్టీ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వంగేటి ప్రతాప్ రెడ్డి,కురుపల్లి నర్సింగరావు, వంగేటి రాజిరెడ్డి, పూడూరి సుధాకర్, నల్లగండ్ల అశోక్ కుమార్, మద్దూరి రాజు, మద్దూరు మాణిక్యం, సిహెచ్ వెంకటేష్, కమ్మరి కృష్ణ, ఎరువుల వీరేష్, బయన్న మహేష్, దుబ్బ శ్రీనివాస్, పలనాటి శ్రీనివాస్, భవాని శ్రీనివాస్, పటేల్ బాలయ్య, కొరివి దేవేందర్, బాజా రమేష్, సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మరకత శ్రీలక్ష్మి గణపతిలో శరన్న రాత్రులు

అల్వాల్, సెప్టెంబర్ 19 (నినాదం): మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం కనజిగూడలో శ్రీదేవి శరన్నవరాత్రులు 22 సోమవారం నుండి జరుపుటకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాహకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి తెలిపారు. ఆదివారం పితృ అమావాస్య ఉన్నందున కుష్మాండ గుమ్మడికాయ ప్రత్యేక పూజలు నిర్వహించి న గుమ్మడికాయను ఇంటికి కట్టినచో నరగోష నర పీడ నరదృష్టి వంటి చెడు ప్రయోగం నుండి అడ్డుపడి ఇంటి సభ్యులను రక్షిస్తుందని తెలిపారు

బొల్లారం ప్రధాన రహదారి దురవస్థపై
బీజేపీ పార్టీ అధ్యక్షుడు ఆగ్రహం

జిన్నారం నినాదం న్యూస్: ఐడిఎ బొల్లారం నుంచి పట్టణంలోకి ప్రవేశించే ప్రధాన రహదారి చిన్న వర్షానికే ముంపుకు గురై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా అధికారులు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బొల్లారం బిజెపి పట్టణ అధ్యక్షుడు కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "ప్రతిరోజూ పరిశ్రమలకు విధులకు వెళ్తున్న మహిళలు, పురుషులు నిలిచిపోయిన నీటిలో నడవాల్సి వస్తోంది. వాహనాల రాకపోకలతో పరిస్థితి మరింత కష్టమవుతోంది. పరిశ్రమలు, ప్రజల నుంచి పెద్ద మొత్తంలో పన్నులు వసూలు చేస్తూ, అత్యవసరమైన రహదారిని సక్రమంగా నిర్మించడంలో అధికారులు విఫలమయ్యారు" అని విమర్శించారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి ముంపు సమస్యను పరిష్కరించి రహదారి పనులు పూర్తి చేయాలని ఆయన కమిషనర్‌ను విజ్ఞప్తి చేశారు. తమ విజ్ఞప్తిని పట్టించుకోకపోతే బిజెపి పార్టీ తరపున మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు.

స్నేహితుని జ్ఞాపకార్థంగా..

భీమదేవరపల్లి, సెప్టెంబర్ 19 (నినాదం): ఇటీవల స్వర్గస్తులైన ఈరల్ల శ్రీనివాస్ జ్ఞాపకార్థం, వారి స్నేహితులు భీమదేవరపల్లి జెడ్పి హెచ్ఎస్ బాయ్స్, గర్ల్స్ హైస్కూల్లలో పదవ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జాలి ప్రమోద్ రెడ్డి, భూపతి శ్రీకాంత్, గోలి రవితో పాటు రెండు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు. విద్యార్థులు ఈ కార్యక్రమం పట్ల ఆనందం వ్యక్తం చేసి, పుస్తకాలు అందించిన శ్రీనివాస్ స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపారు. సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు కోసం పుస్తకాలు ఎంతో ఉపయోగకరమని, విద్యా స్ఫూర్తిని కొనసాగించడం ద్వారా శ్రీనివాస్ జ్ఞాపకం చిరస్మరణీయమవుతుందని తెలిపారు.

బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక
పల్లవి కిడ్స్ పాఠశాల కరస్పాండెంట్ శ్రీకాంత్.. పల్లవి కిడ్స్ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు

చేవెళ్ళ సెప్టెంబర్ 19(నినాదం): బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి సాంస్కృతిక అస్తిత్వానికి రూపం అని పల్లవి కిడ్స్ పాఠశాల కరస్పాండెంట్ శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పల్లవి కిడ్స్ పసుపులో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల యాజమాన్యం అందరూ విద్యార్థులతో కలిసి రంగు రంగుల పూలను పేర్చి బతుకమ్మను అలంకరించారు. ఈ నేపథ్యంలో కరస్పాండెంట్ శ్రీకాంత్ మాట్లాడుతూ,బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ తెలంగాణలో పూలను పూజించే సంప్రదాయమైన పండుగ బతుకమ్మ అని కుల, మత, వర్గ భేదాలు లేకుండా అందరూ కలిసి మెలిసి ఘనంగా జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. ఈ కార్యక్రమంలోని పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా బీజేవైఎం నాయకుని జన్మదిన వేడుకలు
యువతకోసం ఆలోచించే వ్యక్తి నర్ర మధుకర్ రెడ్డి..
బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు..

జమ్మికుంట, సెప్టెంబర్ 19 (నినాదం): ఇల్లంతకుంట మండలం బొగపాడు గ్రామానికి చెందిన నర్ర మధుకర్ రెడ్డి చదువుకునే రోజుల్లోనే విద్యార్థి సమస్యలపై ఉద్యమించిన వ్యక్తి అని, ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లి అక్కడే మంచి ఉద్యోగం వచ్చినప్పటికీ మాతృ దేశం మీద ఉన్న మమకారంతో ఇక్కడ ఉన్న యువతకు ఏదో ఒకటి చేయాలనే సంకల్పంతో స్వదేశం వచ్చి ఇక్కడున్న యువకులకు అనేక రకాలుగా చదువుల కోసం, నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు ఇప్పించుకుంటూ ఎంతో మంది యువకులకు అండగా నిలబడ్డాడని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు కొనియాడారు. శుక్రవారం మధుకర్ రెడ్డి జన్మదిన వేడుకలను అతని మిత్రుల సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. రాబోయే రోజుల్లో మధుకర్ రెడ్డి మరింత ప్రజా సేవ చేయడం కోసం అతనికి భగవంతుడు అండగా వుండి ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు కల్పించాలని అతని మిత్రులు భగవంతుణ్ణి కోరుకున్నారు. మధుకర్ రెడ్డి జన్మదిన వేడుకలలో బిజెపి జిల్లా అధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, ఇల్లంతకుంట మండలం బిజెపి మాజీ అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి బీజేపీ సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి మరియు పల్లెర్ల శ్రీకాంత్, బొమ్మిడేని అజయ్,గోలి గణేష్,కొత్తకొండ కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు. స్పందన లో పండ్ల పంపిణీ.. బీజేవైఎం యువ నాయకుడు నర్రా మధుకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా స్పందన అనాథ ఆశ్రమంలో ఆయన మిత్రుడు బొమ్మిదేవి అజయ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ, ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్రస్వామి ఆశీస్సులతో మధుకర్ రెడ్డి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

మహిళల ఆరోగ్యంపై అవగాహన

చేవెళ్ళ సెప్టెంబర్ 19(నినాదం): మహిళలు ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని వెల్ఫేర్ ఫౌండేషన్ సి ఎస్ ఆర్ హెడ్ సురేఖ అన్నారు. శుక్రవారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలంలోని నాగరగూడ, హైతాబాద్, చందనవెల్లి ముద్దెంగూడ గ్రామాలలో వెల్స్ వన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పి సి టి వారి సహకారంతో గత మూడురోజులుగా మహిళలకు, గర్భిణీలకు చిన్న పిల్లల తల్లులకు ఆరోగ్యం పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రొమ్ము కాన్సర్ గర్భశయం ముఖాద్వార కాన్సర్ పరిశుభ్రత ఇతర ఆరోగ్య విషయాలపై సూచించారు. ఈ కార్యక్రమాలలో 100 మంది మహిళలు పైగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య, పీసీటి వెలస్పున్ సిబ్బంది పాల్గొన్నారు.

నేను ఏ తప్పు చేయలేదు

సిద్దిపేట నినాదం: కులంతో ఐక్యమత్యం గా ఉన్న తన కుటుంబాన్ని కులం నుండి వెల్లగొట్టేందుకు కొంతమంది వ్యక్తులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. సిద్దిపేట రూరల్ మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన కురుమ సంఘం సభ్యులు కోటగిరి అంజయ్య. శుక్రవారం వెంకటాపురం గ్రామంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ తనపై గురువారం తన గ్రామానికి చెందిన మల్లికార్జున కురుమ సంఘం సభ్యులు చేసిన ఆరోపణలు అవస్తమని తెలిపారు. తను కురుమ సంఘం సభ్యుల అంగీకారంతో కురుమ సంఘానికి చెందిన రెండు ఎకరాల భూమిని ఒక సంవత్సరం పాటు లీజుకు(అగ్రిమెంట్) తీసుకోవడం జరిగిందన్నారు. అగ్రిమెంట్ పూర్తికాకుండానే తనను భూమిని వదులుకోవాలని కొంతమంది వ్యక్తులు బెదిరిస్తున్నారని ఆరోపించారు. గ్రామానికి చెందిన కోటగిరి ప్రభాకర్,బట్ట కనకయ్య, పులి పరిసయ్య, కోటగిరి కనకయ్య, కోటగిరి మల్లయ్య తో తనకు ప్రాణభయం ఉందన్నారు. పై వ్యక్తులు తన కుటుంబాన్ని కులం నుండి వెళ్లగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తనకు కులం అంటే గౌరవం అని , కుల సంఘం సభ్యునిగా బీరప్ప దేవాలయం కు భూమి కొన్నప్పుడు రెండు లక్షల రూపాయలు ఇచ్చానన్నారు. ప్రాణ భయంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. తను 50 వేల రూపాయలు ఖర్చు పెట్టుకుని రెండు ఎకరాల భూమిలో వరి పంటను పెట్టానన్నారు. పంటను ధ్వంసం చేయ డా నికి కొందరు వ్యక్తులు ప్రయత్నిస్తు న్నారని అన్నారు. పోలీస్ అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని కోరారు.

కురుమ సంఘం సభ్యుల అంగీకరంతో రెండు ఎకరాల భూమిని లీజుకు తీసుకోవడం జరిగింది

లీజు పూర్తికాకుండానే భూమి వదులుకోవాలని కొందరు వ్యక్తులు బెదిరిస్తున్నారు

వెంకటపూర్ మల్లికార్జున కురుమ సంఘం సభ్యులు కోటగిరి అంజయ్య



ఎంపీ నిధులతో సిసి
పనులు ప్రారంభం

చేవెళ్ల సెప్టెంబర్ 19 (నినాదం): గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ఎంపీ నిధులతో సీసీ రోడ్ల పనులు వేగవంతంగా నిర్మాణ పనులు జరుగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో ఎంపీ నిధులు 5 లక్షల తో సీసీ రోడ్ల నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం స్థానిక నాయకులతో కలిసి సీసీ రోడ్డు ప్రారంభ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోభారతీయ జనత పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పారమిత హెరిటేజ్ పాఠశాలలో
బతుకమ్మ సంబరాలు

కరీంనగర్, సెప్టెంబర్ 19(నినాదం): స్థానిక పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. పాఠశాల విద్యార్థినులు సంప్రదాయక దుస్తులు ధరించి, సృజనాత్మక నైపుణ్యంతో వివిధరకాల పూలతో పోటా పోటీగా బతుకమ్మలను పేర్చి అలంకరించారు. ఈసందర్భంగా విద్యార్థుల తల్లులకు బతుకమ్మలను పేర్చే విధానం, బతుకమ్మ పాటల పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. అనంతరం వివిధ తరగతుల విద్యార్థినులు వారి తల్లులు, ఉపాధ్యాయినులు, కోలటాలతో, నృత్యాలతో పాటలతో పలువురిని అలరించారు. ఈ సందర్భంగా పారమిత విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఈ. ప్రసాద రావు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, పాఠశాల తల్లిదండ్రులకు ముందస్తు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పారమిత విధ్యాసంస్థల డైరెక్టర్లు అనూకర్ రావు, ప్రసూన, రశ్మిత, వినోదరావు, వి యువిం. ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, సమన్వయకర్తలు రబీంద్ర పాత్రో, భవానీ, నిఖిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇద్దరికీ జైలు

కల్వకుర్తి, సెప్టెంబర్ 19 (నినాదం) : డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారికి జూనియర్ సివిల్ కోర్టు మేజిస్ట్రేట్ కావ్య శిక్ష విధించారని కల్వకుర్తి ఎస్ ఐ మాధవరెడ్డి శుక్రవారం తెలిపారు. ఇద్దరు వ్యక్తుల్లో ఒకరికి ఒక రోజు జైలు, రూ 600 జరిమానా, మరో వ్యక్తికి ఒక్కరోజు జైలు శిక్ష, రూ 100 జరిమాన విధించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఎన్ని సార్లు అవగాహనా కల్పించినా,శిక్షలు, జరిమానా విధించినా వాహన చోదకులు మారడంలేదని ఎస్సై ఆవేదన చెందారు. ట్రాఫిక్ రూల్స్ కు విరుద్ధంగా తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పని ఎస్సై హెచ్చరించారు.

విద్యార్థులకు క్రీడాదుస్తులు వితరణ

వెల్గటూర్,సెప్టెంబర్19(నినాదం న్యూస్):ఉమ్మడి వెల్లటూర్ మండలం లోని పాతగూడూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోని 84 మంది విద్యార్థులకు మండల కాంగ్రెస్ నాయకుడు మద్దుల లక్ష్మీ గోపాల్ రెడ్డి క్రీడా దుస్తులు పంపిణీ చేసి తన ఉదారతను చాటుకున్నారు.పాఠశాల స్థాయి నుండే విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించేందుకు తన వంతుగా తోడ్పాటును అందించానని గోపాల్ రెడ్డి తెలిపారు.కార్యక్రమంలో నాయకులు కొంగల జగదీశ్వర్ రెడ్డి,గూడ రాంరెడ్డి,సూరారం లక్ష్మణ్,చింతల కిషన్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింతపండు శేఖర్,ఉపాధ్యాయులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పోలీసులకు బిజెపి నేతల ఫిర్యాదు

వేములవాడ, సెప్టెంబర్ 19 (నినాదం) : ప్రధాని జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్స్ ని చెంపివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బిజెపి నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పట్టణ బిజెపి అధక్షుడు రాపెల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ ఎస్ఐ ఎల్లయ్య గౌడ్ కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పిన్నింటి హనుమాన్లు, బిల్ల కృష్ణ, గుడిసె మనోజ్, రేగుల రాజు, నేరెళ్ల సాయి, కీసర యశ్వంత్, కోలా మారుతి తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా శివాలయంలో అన్నదానం
అన్నపూర్ణ సేవా సమితి సేవలు అభినందనీయం

జమ్మికుంట, సెప్టెంబర్ 19 (నినాదం): జమ్మికుంట పట్టణంలోని శివాలయం (బొమ్మలగుడి)లో అన్నపూర్ణ సేవ సమితి ఆధ్వర్యంలో స్వర్గీయ ముంజాల వెంకటయ్య – కనకమ్మల జ్ఞాపకార్థం వారి ముగ్గురు కుమారులు శుక్రవారం అన్నదాన కార్యమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ తల్లిదండ్రుల పేరిట అన్నదాన కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి నిత్య అన్నదాన కార్యక్రమాలు చేపడుతున్న అన్నపూర్ణ సేవ సమితి నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మన ఇంట్లో జరిగే ఏ కార్యక్రమానికైనా అనవసర ఖర్చులు పెట్టకుండా ఇలా అన్నదానం చేయడం వల్ల పదిమంది కడుపు నిండుతుంది అని అంతకు మించిన ఆనందం మరొకటి ఉండదని భవిష్యత్తులో చిన్న చిన్న శుభకార్యాలకు వృధా ఖర్చులు పెట్టకుండా అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన కార్యక్రమంలో భాగస్వాములు కావడం వల్ల మధ్లలాదిమంది కి అన్నదానం చేయడం సంతోషం కలిగిస్తుందని ఇలాంటి మహత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన అన్నపూర్ణ సేవా సమితి సభ్యుల సేవలు అభినందనీయమని వారు కొని ఆడారు. కార్యక్రమంలో ముంజాల స్వామి, ముంజాల సంపత్, ముంజాల రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

బిజెపి నేతల స్వచ్ఛ భారత్

వేములవాడ, సెప్టెంబర్ 19 (నినాదం) : ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా వేములవాడ పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం స్వచ్ఛ భారత్ నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు ప్రైమరీ స్కూల్ పద్ద పరిసరాలను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ భారత ప్రధాని పుట్టినరోజు గాంధీ అడుగుజాడల్లో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగానే స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టామని, ప్రధాని మోడీ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండి దేశాన్ని నడిపించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోలా కృష్ణస్వామి, రేగుల మల్లికార్జున్, పిన్నింటి హన్మాండ్లు, బిళ్ళ కృష్ణ, గుడిసె మనోజ్ కుమార్, రఘుపతి, దాసరపు నాగరాజు, రేగుల రాజ్‌కుమార్, మల్లేశం యాదవ్, నేరెళ్ల సాయి, రేగుల శ్రీకాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

రసాయన ఎరువులను తగ్గించి
సేంద్రియ ఎరువులు వాడాలి
వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ వెంకన్న

భీమదేవరపల్లి సెప్టెంబర్ 19 నినాదం : ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ యొక్క గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనమనే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ గ్రామంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ వెంకన్న ఎల్ కృష్ణ ఆధ్వర్యంలో వరి కంది విత్తనోత్పత్తిలో తీసుకోవలసిన జాగ్రత్తలు , పాటించవలసిన మెలుకువల గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించి, సేంద్రియ ఎరువులు వాడాలి అన్నారు. రసాయన ఎరువుల వాడటం వల్ల భూసారం తగ్గిపోవడం కాకుండా పంటలకు మేలు చేసే అనేక రకాలైన జీవజాతులు అంతరించిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి మండల వ్యవసాయ అధికారి పద్మ వ్యవసాయ విస్తరణ అధికారి సుమలత బొక్కలు జేమ్స్ రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.